కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేద్దాం

- కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్

నార్నూర్, అక్టోబర్ 26 : కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేద్దామని కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్ అన్నారు. కుమ్రం భీం 84వ వర్ధంతిలో భాగంగా శనివారం నార్నూర్-జైనూర్ మండల సరిహద్దు పరిధిలోని మరపగూడ, పట్నపూర్ గ్రామ సమీపంలోని చౌరస్తా వద్ద కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆదివాసీ సంప్రదాయ పూజలు చేసి జెండాను ఎగురవేశారు. వర్ధంతి కార్యక్రమంలో కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్ హాజరు కాగా వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన విప్లవ గిరిజనోద్యమ నాయకుడు గోండు వీరుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ భీం ఆశయ సాధనకు ఐక్యమత్యంతో ముందుకెళ్దామని ఆకాంక్షించారు.

కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మనుమడు కుమ్రం సోనేరావ్

భీంను స్ఫూర్తిగా తీసుకోవాలి...

కుమ్రం భీంను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్యనందించి ప్రయోజకులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రాయిసెంటర్ సార్‌మేడి మెస్రం దుర్గుపటేల్, గ్రామ పటేళ్లు హన్మంత్‌రావ్, పూసం ఇస్రూ, జాలింషావ్, గంగధార్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గోపీచంద్, మాజీ ఎంపీటీసీలు జుగ్నాక్ జుగాదిరావ్, కళావతి, మాజీ సర్పంచ్‌లు కేశవ్‌రావ్, బాలాజీ, మడావి రూప్‌దేవ్, కుమ్ర రాహుల్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగోరావ్, డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు పూసం ఇస్రూ, నాయకులు, కుమ్రం భీం కమిటీ నిర్వాహకులు, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఇచ్చోడ, అక్టోబర్ 26 : రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నిస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోరుబాటలో రైతు ధర్నా నిర్వహిస్తే జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులతో జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయించడం సిగ్గు చేటన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన చేపట్టే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, మండల కేంద్రంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు, రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, నాయకులు సుభాష్, అల్తాఫ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు రమేశ్, ప్రవీణ్ నాయక్, సాబీర్, గైకాంబ్లే గణేశ్, మహేందర్ రెడ్డి, మైల మహేశ్, అర్గుల గణేశ్, షేక్ రబ్బాన్, షేక్ ఫరీద్, సచిన్, విక్రమ్, కార్యకర్తలు సంతోష్, షేక్ జావిద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి

కేటీఆర్ ఫ్లెక్సీ దగ్ధం చేసిన తీరును ఖండిస్తున్నాం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ

ఎదులాపురం, అక్టోబర్ 26 : కాంగ్రెస్ నాయకుడు కందిశ్రీనివాస్ రెడ్డి ప్రజాభవన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ తెలిపారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంది శ్రీనివాస్ రెడ్డి అక్రోశంతో, అవగాహన లేమితో మాట్లాడడం మానుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం పేరుతో ఆయన మెడలో చెప్పుల దండవేసి రాక్షస ఆనందం పొందడం ఏమిటి, పోలీస్ దీనిని సుమోటోగా తీసుకొని ఎందుకు కేసులు నమోదు చేయకూడదని ప్రశ్నించారు. ఈ ప్రాంతం అభివృద్ధి పట్ల ప్రేమ ఉంటే ఇచ్చిన 420 హామీలపైన ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయించాలన్నారు. మరోమారు కేటీఆర్‌పైన, మాజీ మంత్రి జోగు రామన్నపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్, దయానంద్, జాదవ్ కృష్ణ నాయక్, సురేందర్, వినోద్, సయ్యద్ జుబేర్ అల్లి, ఖలీమ్, పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ప్రదానం

ఎదులాపురం, అక్టోబర్ 26 : కులవృత్తిదారులకు ఉపాధి కల్పించాలని గొప్ప ఆలోచనతో ప్రధానమంత్రి మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా ఆదిలాబాద్‌లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం పద్మభూషణ్ రాజు, పీఎం విశ్వకర్మ ప్రోగ్రాం అధికారి రాజేందర్, డైరెక్టర్ శ్యామల పాల్గొన్నారు.

ఆధార్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

తాంసి, అక్టోబర్ 26: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్‌లో ప్రభుత్వం నిర్దేశించిన రుసుము రిసిప్టులో ఉన్న దానికంటే డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారని యువకులు తహసీల్దార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. రిసిప్టులో రూ.50 ఉంటే నిర్వాహకులు రూ.200 వసూలు చేశారని వాపోయారు. నిరుపేదలను మీ సేవ, ఆధార్ కేంద్రాల్లో దోచుకోవడం సరైన పద్ధతి కాదని, మరోసారి ఇలా చేస్తే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని యువకులు తహసీల్దార్‌కు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ దగ్గరికి ఏం పోతావ్ చిన్న సమస్య ఇక్కడే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దార్‌ని కలిసిన వారిలో యువకులు రాములు, నాగారం అశోక్, రేణి రాములు, చౌదరి లింగన్న, మంత్రి రాజు, రమాకాంత్ ఉన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

బోథ్, అక్టోబర్ 26 : బోథ్ ప్రాంతంలో శనగ పండించే రైతులు అధికంగా ఉన్నారని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని శనివారం తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్ రెడ్డిని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి విన్నవించారు. నిర్మల్‌లోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేషన్ చైర్మన్ కార్పొరేషన్ ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచుతామని రైతులు ఆ విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. కలిసిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అబ్రార్, సీనియర్ నాయకుడు షేక్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

తలమడుగు, అక్టోబర్ 26: ఝరి, పున్నగూడ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను శనివారం తహసీల్దార్ రాజమోహన్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని బియ్యాన్ని, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. సరైన విద్య బోధనలతో కూడిన ప్రణాళికలు తయారు చేసుకొని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట ఆర్ఐ, సిబ్బంది ఉన్నారు.

గురుకులం ఆర్‌సీవోగా అగస్టేన్

ఉట్నూర్, అక్టోబర్ 26: గిరిజన గురుకులం ఆర్‌సీవోగా అగస్టిన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలకడంతో పాటు సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్సీవో అనిల్, ప్రిన్సిపాల్ హరిరాం, కార్యాయ సిబ్బంది నరేశ్, సుంగు, వెంకటేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

టీజీఈజేఏసీ కార్యవర్గం ఏర్పాటు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 26: నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి(టీజీఈజేఏసీ) నూతన కార్యవర్గం ఖరారైంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం క్రమశిక్షణగా అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంఘ బాధ్యులుగా ఎన్నుకోబడ్డ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

28న బీసీ కమిషన్ బృందం రాక

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 26 : ఈ నెల 28న రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన అభిప్రాయ సేకరణ 28న ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరంలో ఉంటుందని పేర్కొన్నారు.నిర్మల్ జిల్లాకు చెందిన రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలుపవచ్చన్నారు.

కడ్తాల్ వద్ద లారీ బోల్తా

సోన్, అక్టోబర్ 26 : కడ్తాల్ హైవే రోడ్డుపై శనివారం ఉదయం సంత్ర పండ్ల లారీ బోల్తా పడింది. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో అందులో ఉన్న పండ్లు రోడ్డుపై పడిపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంత్ర పండ్లను తీసుకునేందుకు జనాలు ఎగబడ్డారు.

అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 26: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్తూపం నుంచి ఎస్పీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీసులు బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్, సీఐలు గోపీనాథ్, నైలు, నవీన్, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, మల్లేశ్, రామకృష్ణ, రవీందర్, ఆర్ఐలు రాంని రంజన్ రావ్, శేఖర్, రమేశ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, అక్టోబర్ 26 : మండల కేంద్రానికి చెందిన అల్లం సాయికృష్ణ తండ్రి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ పరామర్శించారు. ఆయన వెంట బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి ఉన్నారు.

ఆర్థిక సాయం

బోథ్, అక్టోబర్ 26: వజ్జర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సోయం గంగా రాం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శుక్రవారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు శనివారం డీఆర్డీవో సాయన్న పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వెంట ఏపీ డీ కృష్ణారావ్, ఏపీవో జగ్దేరావ్, ఎఫ్ఏ శ్యాం, భోజ న్న, సత్తయ్య ఉన్నారు.

బోథ్, అక్టోబర్ 26 : సొనాలకు చెందిన పడిగెల రమేశ్ ఇటీవల మృతి చెందాడు. శనివారం రమేశ్‌తో చదువుకున్న 19 97-98 పదో తరగతి బ్యాచ్ మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 10 వేలు ఆర్థిక సాయం రమేశ్ భార్య పద్మకు అందజేశారు. ఇక్కడ శ్రీనివాస్ రెడ్డి, నర్స

PUBLIC NOTICE

All the general public hereby informed that **Sri. Ankar Maruthi S/o. Kishan R/o. H.No.13-80/A Shanthi nagar Khanapur R/M Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the house no.21-23, admeasuring 6216.00 Sq.feet =690.66 Sq.yards = 577.46 Sq. meters, in which house plinth area 180.00 Sq.feet situated at Shanthinagar Khanapur under limits of municipality Khanapur Dist. Nirmal, Telangana State which is bounded by East Municipality Road, West: Ankar Kishan and Jakkula Bheemanna houses North: House of Jakkula Bheemaraju, South:Shanthinagar to Shivajinagar Road At present that **Sri.Ankar Maruthi S/o. Kishan** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/S. Shriram Finance Ltd, Branch Khanapur for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a four days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this public notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal, Nirmal, Cell: 9959298938

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By this deed I the under signed Kancharlawar Shrija W/o Yerrawar Vikas R/o.H.No: 1-5-81/2B, Ambedkar Nagar ,Bhainsa (Vill),Dist: Nirm al-504103,T.S. Have Changed my name to **Shrija Vikas Yerrawar W/o. Yerrawar Vikas** For all future Purposes

CHANGE OF NAME

By this deed I the under signed Kancharlawar Mamta Vijaykumar W/o Kancharlawar Jayram Siddheshwar R/o. H.No: 19/723 ,S.V.M. Colony ,VIP Road ,Kinwat,Tq Kinwat, Nanded-431804.Maharashtra,have changed my name to **Kancharlawar Mamta Jayram W/o Kancharlawar Jayram Siddheshwar** For all future Purposes.

WANTED

jobs Apply Now!

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

దండారీ ఉత్సవాలకు సహకారాలు అందిస్తాం

బోథ్, అక్టోబర్ 26 : దండారీ ఉత్సవాలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. శనివారం పట్నాపూర్(మేడిగూడ)లో నిర్వహించిన దండారీ ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేందర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్, భోజన్న, అబ్రార్, మోహన్ పాల్గొన్నారు.

వర్ధంతి సభకు తరలివెళ్లిన నాయకులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 26: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం ఎదులపాడ్ గ్రామంలో నిర్వహించిన ఆదివాసీ బిరుదుగోండ్ తోటి ఆదివాసీ అమరవీరుడు వెడ్మ రాము 37వ వర్ధంతి సభకు శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీ బిరుద్‌గోండ్ తోటి సంఘం నాయకులు నివాళులర్పించి తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఆదివాసీ బిరుద్‌గోండ్ తోటి సంఘం జిల్లా అధ్యక్షుడు నైతం శేఖర్, జిల్లా యువ నాయకులు పృథ్వీరాజ్, మండల నాయకులు నైతం రమేశ్, సోయం విఠల్, మెస్రం మారుతి పటేల్, రాము పటేల్, నాయకులు ఉన్నారు.

పాటల్ సినిమాను జిల్లా వాసులు ఆదరించాలి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 26 : నిర్మల్ జిల్లాకు చెందిన సాయి మోత్కూర్ దర్శకత్వం వహించిన పాటల్ సినిమాను జిల్లా ప్రజలు ఆదరించాలని పాటేల్ సినిమా కళాకారులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 25న ప్రపంచ వ్యాప్తంగా పాటల్ సినిమాను విడుదల చేయడం జరిగిందని, నిర్మల్‌లోని స్థానిక నారాయణ థియేటర్‌లో రెండు షోలు ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. సందేశాత్మక చిత్రాన్ని హైదరాబాద్, వికారాబాద్ జిల్లా లో చిత్రీకరించడం జరిగిందని ఈ సినిమాల్లో జిల్లా కళాకారులకు అవకాశం లభించడం చాలా సంతోషక రమని అన్నారు. కార్యక్రమంలో నటుడు మోహన్ రావు పడాల్, రాజు, నర్సయ్య, మౌర్య, గణేశ్ పాల్గొన్నారు.

12 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఖానాపూర్, అక్టోబర్ 26 : ఖానాపూర్‌లోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నవంబర్ 12 నుంచి 16వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. శనివారం పోస్టర్ విడుదల చేశారు. ఉత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనర్సింహ మూర్తి ఆధ్వర్యంలో కొనసాగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజన్న పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం, నాయకులు రమేశ్, రాము, సుధాకర్, భీమన్న, జూని, సురేశ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కుంటాల, అక్టోబర్ 26 : ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేకాధికారి, డీపీఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఎల్ఆర్ఎస్ జరుగుతున్న ప్రక్రియ తీరును పరిశీలించారు. అలాగే లక్ష్యం మేరకు ఇంటి పన్నులను, ట్రేడ్ లైసెన్స్‌లను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో రహీం, సెక్రటరీ రాజబాపు, హెచ్ డబ్ల్యూవో నగేశ్ ఉన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ మృతి

దిగంబర్ మాశెట్టివార్ (ఫైల్)

భైంసా, అక్టోబర్ 26 : భైంసాకు చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ మాశెట్టివార్ (90) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన 1981-85, 1987-92 సంవత్సరాలలో మున్సిపల్ చైర్మన్‌గా సేవలందించారు. అంతే గాకుండా 1993-95 వరకు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొనసాగారు. కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని సరస్వతి శిశు మందిర్ సుభద్ర వాటికకు ఉచితంగా ఇచ్చిన మహాన్నోత వ్యక్తి. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే రామరావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం 3 గంటలకు జరగనున్నాయి.

దివ్యాంగుల కమిటీ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 26 : నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా సంక్షేమాధికారి ఫైజాన్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగుల కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థలు, దివ్యాంగులలో పరిజ్ఞానం, అనుభవం కలిగిన దివ్యాంగులు కేటగిరిల వారిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదటి కేటగిరిలో ఐదుగురు సభ్యులు దివ్యాంగుల సంస్థల నుంచి రెండవ కేటగిరిలో ఐదుగురు సభ్యులు దివ్యాంగులలో పరిజ్ఞానం, అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకుని నవంబర్ 6 సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నిర్మల్‌లో సంప్రదించాలని సూచించారు.

29న జాబ్ మేళా

ఎదులాపురం, అక్టోబర్ 26 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో ఈ నెల 29వ తేదీన ఉదయం 9 గంటలకు టీఎస్ కేజీ (తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) వారి సౌజన్యంతో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది, టీఎస్ కేటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ లిమిటెడ్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు బీఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులై ఉండాలని, 18 ఏళ్లు నిండిన పురుషులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చేటప్పుడు ఒక జత రెస్యూమ్, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఒరిజినల్ అండ్ జిరాక్స్ సెట్, ఐడీప్రూఫ్ తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఎండీ ఇమ్రాన్ అలీ 9703533626 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కిడ్నీ వ్యాధి బాధితురాలికి ఆర్థిక సాయం

తలమడుగు, అక్టోబర్ 26 : దేవాపూర్ గ్రామానికి చెందిన అనుపట్ల లక్ష్మి కిడ్నీ వ్యాధితో రిమ్స్‌లో చికిత్స పొందుతుంది. శనివారం ఈ విషయం తెలుసుకున్న మాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో రూ.15,900 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు క్రాంతికుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు హర్ష దేవీదాస్, వరప్రసాద్, నిమ్మల ప్రశాంత్, బ్రహ్మ శ్రీనివాస్, సూరం రాహుల్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 26: ప్రభుత్వం పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ వరగంటి అశోక్ అన్నారు. సిరికొండ మండలంలో వివిధ పాఠశాలను సందర్శించారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. డీఎస్సీ-2024 ఉపాధ్యాయులకు పదో తేదీ నుంచి వేతనాలు చెల్లించాలని, పీఆర్సీ కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణరావ్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, మండల బాధ్యులు సూర్యప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి

రక్తదానం చేస్తున్న సీఐ, ఎస్ఐలు

ఇచ్చోడ, అక్టోబర్ 26: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఇచ్చోడ సీఐ